RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 128 పేజీలు - 08 ఆదివారం 05 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే

**రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి**

**ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు**

**6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన**

**అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 04:** బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మిగతా2లో...



# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

**● సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు ● కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ**

**తొలి అక్షరం/తిరువనంతపురం, 04 :** జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయి ంచిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న మిగతా2లో...



# గడవు ముగుస్తోంది...

**- ఇరాన్‌కు మరోమారు ట్రంప్ హెచ్చరిక**

**తొలి అక్షరం/వాషింగ్టన్,ఏప్రిల్ 04 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. తమతో ఒప్పందం చేసుకోవడానికి లేదా హర్మూజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్ కు ఇచ్చిన పది రోజుల గడువు దగ్గరపడిందన్నారు. సమయం మించిపోతోందని,

మిగతా2లో...

# కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

**రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం:తీవ్రంగా ఖండించిన హరీష్ రావు**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 04:** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహ రిస్తున్న కాంగ్రెస్ నాయకుల మిగతా2లో...

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

**● పట్నం ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నిక ● క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక ● రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్**



**తొలి అక్షరం/హైదరాబాద్, 04 :** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది.

మిగతా2లో...

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

**● బావిలోకి దూసుకెళ్లిన కారు ● ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి**



**తొలి అక్షరం/ముంబై,ఏప్రిల్ 04 :** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళు ండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన

మిగతా2లో...

# రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

**- ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 04 :** ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది.

మిగతా2లో...

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

**కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు**

**బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఘాటు విమర్శలు**


2లో

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

**● బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్**

**● అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జనార్ హెచ్చరిక**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 04 :** వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూ టర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న మిగతా2లో...

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు.

గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల ప్రక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరఫున సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరఫున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ్యాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్–సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు. ఇక కోరం ఉండటంతో ఎన్నిక ప్రక్రియను సజావుగా కొనసాగించారు. దీంతో గొడిశెల సంధ్యారాణి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా గెలుపొందారు.

# కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు.

మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించు కోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# ప్రయివేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీ పై సీఎం మౌనం ఎందుకు?

**- ఫీజుల నియంత్రణ బిల్లుపై..**

**ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఎందుకు పెట్టటం లేదు? : కల్వకుంట్ల కవిత**




**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 04 :** కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలను ఆగం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల మీద రాష్ట్ర ప్రభుత్వానికి అంత ప్రేమెందుకని నిలదీశారు. మహిళా బిల్లు కోసం ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి నప్పుడు లక్షలాది మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఎందుకు నిర్వహించటం లేదని ప్రశ్నించారు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. దీనిపై తెలంగాణ విద్యా కమిషన్ ముసాయిదా బిల్లు సిద్ధం చేసి నెలలు గడుస్తున్నా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీపై ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు.ముసాయిదా బిల్లు సిద్ధమైన తర్వాత కూడా భారీ ఎత్తున కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాయని గుర్తు చేశారు. సామాన్య ప్రజలు ఫీజులు చెల్లించలేక ఆగమవుతుంటే ప్రభుత్వం మాత్రం ఈ బిల్లును అటకెక్కించిందని మండిపడ్డారు. ఫీజుల దోపిడీ కారణంగా సామాన్య కుటుంబాల జీవితకాలపు పొదుపు మొత్తం హారతి కర్పూరంలా కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**నేడు సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం**

సింగరేణి సంస్థను కాపాడేందుకు తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నారు. బంజారా హిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొంటారు. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహణ, సంస్థకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు, అలియాస్ పేర్ల అంశం, కారుణ్య నియామకాలు, సంస్థ మనుగడ కోసం చేపట్టాల్సిన చర్యలను ఈ సమావేశంలో చర్చించనున్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

(మొదటి పేజీ తరువాయి)

బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ–ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్–యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ది పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## గడవు ముగుస్తోంది...

(మొదటి పేజీ తరువాయి)

విధ్వంసానికి 48 గంటల సమయమే ఉందన్నారు. అంతా భగవంతుడి దయ! అంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. మరోవైపు అమెరికాకు చెందిన ఎఫ్–15 యుద్ధవిమానాన్ని ఇరాన్ కూల్చివేసిన విషయం తెలిసిందే. అయితే ఇందుకోసం అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను ఉపయోగించినట్లు ఇరాన్ వెల్లడించింది.గగనతలంపై పూర్తి నియంత్రణ ఉందని ఇరాన్ సైన్యం పేర్కొంది.

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేరకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపై ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

**తొలి అక్షరం/వరంగల్,ఏప్రిల్ 04:** తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు–66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

(మొదటి పేజీ తరువాయి)

వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తు న్నారని సీపీ తెలిపారు. సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తు న్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటు న్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

## కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలు: కెటిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 04:** క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆర్ఎస్ కైవసం కావడం హర్షణీయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందన్నారు. అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది. కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైందని ఈ ఫలితాలు చెప్పాయి. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు' అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# మీ సామాజిక సేవలు అమోఘం...

## జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా మలిచిన సదరు శీను

## వేద పండితుల ఆశీర్వాదాలతో సదర్ శీను బర్త్‌డే వేడుకలు






**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 04:** రంగారెడ్డి జిల్లా బిసి సేన అధ్యక్షుడు సదర్ శీను జన్మదినాన్ని పురస్కరించుకుని షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని వేద పాఠశాలలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది.వేద పండితుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తి పరవశంలో పాల్గొన్న వారు సదర్ శీను దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం సమాజ సేవకు ప్రతీకగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు మాట్లాడుతూడతన వ్యక్తిగత ఆదాయంలో అధిక భాగాన్ని పేదల సంక్షేమానికి వినియోగిస్తూ, సమాజంలో వెనుకబడిన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్న ఆయన సేవా తపన విశేషంగా నిలుస్తోంది.**సేవలోనే సంతృప్తి... సదర్ శీను సేవా స్ఫూర్తికి ప్రశంసల వెల్లువ** సదర్ శీను సంపాదనను వ్యక్తిగత అవసరాలకే పరిమితం చేయకుండా, పేదల అభ్యున్నతికి వినియోగించడం గొప్ప విషయం అని కొనియాడారు. విద్య, ఆరోగ్యం, ఆర్థిక సహాయం వంటి రంగాల్లో ఆయన అందిస్తున్న తోడ్పాటు అనేక కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు.సమాజంలో అణగారిన వర్గాలకు ఆశాకిరణంగా నిలుస్తున్న సదర్ శీను, సేవనే జీవిత లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నారని తెలిపారు.ఆయన సేవా స్ఫూర్తి యువతకు ప్రేరణగా మారుతుందని, భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టి ఇంకా ఎక్కువ మందికి తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు.సదర్ శీను నాయకత్వంలో బీసీ సేన కార్యకలాపాలు విస్తృతమవుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండి పనిచేస్తోందని తెలిపారు. గ్రామీణ స్థాయిలోనుంచి పట్టణ స్థాయి వరకు సంస్థను బలపరచడంలో ఆయన పాత్ర కీలకమని కొనియాడారు.ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషి విశేషమని పేర్కొన్నారు. మహిళలు వివిధ రంగాలలో ముందుకు సాగేందుకు ప్రోత్సహిస్తూ, వారికి అవసరమైన మార్గదర్శకత్వం, సహకారం అందిస్తున్నారని చెప్పారు. ఆర్థిక, సామాజిక రంగాల్లో మహిళలు ఎదగడానికి అనేక కార్యక్రమాలు చేపడుతూ, సాధికారత దిశగా ముందుకు నడిపిస్తున్నారని వివరించారు.సమాజంలో సమానత్వం, అభివృద్ధి సాధనలో సదర్ శీను చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని, భవిష్యత్తులో కూడా ఆయన సేవలు మరింత విస్తరించి, మరింత మందికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. స్థానిక నాయకులు, బిసి సేన సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మీ సేవలు మరింత విస్తరించాలి

- సామాజిక దృక్పథంతో సదర్ శీను సేవలు అమోఘం
- బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ పిలుపు




**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 04:** రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షుడు సదర్ శీను జన్మదినం సందర్భంగా షాద్‌నగర్ పట్టణ కేంద్రంలోని ఆయన కార్యాలయం సందడి వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ప్రత్యేకంగా హాజరై సదర్ శీనుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శీను సామాజిక సేవలో చూపిస్తున్న నిబద్ధతను ప్రశంసించారు.బీసీ వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయం కోసం ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవలు అందించి, మరింత మంది ప్రజలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.సదర్ శీను మాట్లాడుతూ... తనపై చూపుతున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు.బీసీ సేన బలోపేతం కోసం, పేద మరియు బలహీన వర్గాల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. అనంతరం అన్నదానం తదితర సామాజిక సేవలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు వరప్రసాద్,బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యాట జయ శ్రీకాంత్,కార్యకర్తలు,మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు సుప్ప ప్రకాష్ ,జిల్లా మీడియా అధ్యక్షుడు గిరిబాబు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదర్ శీనుకు శుభాకాంక్షలు తెలిపారు.

---

# మానుకోట మట్టిలో ఎదిగిన అక్షర యోధుడు: ప్రజాసేవకై కదులుతున్న డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్









## సర్కారు బడిలో ఓనమాలు.. విశ్వవిద్యాలయంలో డాక్టరేట్!

## ఉద్యమ కెరటమై ఎగిసి.. కవితమ్మ నమ్మిన బంటుగా గుర్తింపు.

## బహుజన ఆశయాల సాధనకై, యువత ఉపాధి కోసం అలుపెరగని పోరాటం.

## జైలు గోడల సాక్షిగా తెలంగాణ నినాదాన్ని వినిపించిన నిఖార్సైన వీరుడు.

## మహబూబాద్ గడ్డపై మార్పు కోసం వస్తున్న మట్టి బిడ్డ

**తొలి అక్షరం/ఇనుగుర్తి ఏప్రిల్ 4:** అది మానుకోట మట్టి.. పోరాటాలకు పురిటిగడ్డ. ఆ గడ్డపై ఒక సామాన్య మధ్యతరగతి బీసీ కుటుంబంలో ఉద్భవించిన అగ్నికణమే డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్. ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామంలో అరుణ, యాకయ్య దంపతులకు జన్మించిన ఈ బిడ్డ, నేడు రాష్ట్ర రాజకీయ యవనికపై ఒక ధ్రువతారలా మెరుస్తున్నాడు. కేవలం మాటలకే పరిమితం కాకుండా, చేతలతో తన ఉనికిని చాటుకుంటూ ప్రజాక్షేత్రంలో దూసుకుపోతున్నాడు. **సర్కారు బడి నుండి.. సాహసాల పీహెచ్‌డీ వరకు!** శ్రీకాంత్ గౌడ్ విద్యాభ్యాసం నేటి తరం విద్యార్థులకు ఒక గొప్ప స్ఫూర్తి. తన సొంత ఊరు చిన్ననాగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించి, ఓనమాలు దిద్దాడు. అనంతరం ఇనుగుర్తి జెడ్పీ హైస్కూల్‌లో ప్రాథమికోన్నత విద్యను పూర్తి చేసి, జమాండ్లపల్లి విద్యాభారతి గురుకులంలో పదో తరగతి వరకు చదువుకున్నాడు. ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యను మానుకోట పట్టణంలోనే పూర్తి చేసి, అచ్చమైన మట్టి బిడ్డగా ఎదిగాడు. చదువుపై ఉన్న మక్కువతో కాకతీయ విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తి చేయడమే కాకుండా, 'మాస్టర్ ఆఫ్ టూరిజం మేనేజ్‌మెంట్' (ఎం టి ఎం ) లో విశేష పరిశోధన చేసి డాక్టరేట్ ( పీహెచ్డీ ) సాధించి, అక్షర యోధుడిగా నిలిచాడు.**కవితమ్మ అడుగుజాడల్లో.. అచంచలమైన విశ్వాసం!** రాజకీయ ప్రస్థానంలో శ్రీకాంత్ గౌడ్ ఒక అచంచలమైన శక్తి. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కల్వకుంట్ల కవితమ్మ నాయకత్వంలో నడుస్తూ, ఆమె నమ్మిన బంటుగా పేరు తెచ్చుకున్నాడు. భారత్ జాగృతి సంస్థలో రాష్ట్ర స్థాయి కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోనూ, బతుకమ్మ ఉత్సవాల సమన్వయకర్తగానూ తనదైన ముద్ర వేశాడు. కవితమ్మ అప్పగించిన ప్రతి బాధ్యతను ఒక యజ్ఞంలా పూర్తి చేయడంలో ఈయన దిట్ట. ఎన్నో అక్రమ కేసులు, జైలు శిక్షలను అనుభవించినా తన ఆశయం నుండి వెనకడుగు వేయలేదు.**ఉపాధ్యాయుడిగా సేవలు.. ప్రజా నాయకుడిగా సమరం!** గతంలో నెల్లికుదురు గీతాంజలి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా, హన్మకొండలో లెక్చరర్‌గా పనిచేసిన అనుభవం ఉండటంతో, విద్యా రంగంలోని సమస్యలపై శ్రీకాంత్ గౌడ్ కు పూర్తి అవగాహన ఉంది. తన భార్య శ్వేత, కుమార్తె సుదీక్షలతో కూడిన ఆదర్శవంతమైన కుటుంబ జీవితాన్ని గడుపుతూనే, తన కాలాన్ని సమాజం కోసం వెచ్చిస్తున్నాడు. ప్రస్తుతం మహబూబాద్ జిల్లాలోని ప్రతి పల్లెను సందర్శిస్తూ, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు."పదవులు అలంకారం కాదు.. ప్రజా సేవ ఒక బాధ్యత" అని నమ్మే ఈ మానుకోట మట్టి బిడ్డ, రాబోయే రోజుల్లో జిల్లా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించేందుకు సర్వసన్నద్ధమయ్యాడు. ఉద్యమ నేపథ్యం, చదువుకున్న విజ్ఞత, కవితమ్మ అండదండలు ఉన్న శ్రీకాంత్ గౌడ్ కు ప్రజల మద్దతు మెండుగా లభిస్తోంది.

# వీడ్కోలు సమావేశం





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 4:** శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు వీడ్కోలు సమావేశం కళాశాల సెమినార్ హాల్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ డిగ్రీ 2023-2026 బ్యాచ్ కు సంబంధించిన విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఈరోజు ఘనంగా జరిగింది. దీనికి సహకరించిన విద్యార్థులు అధ్యాపకులకు ధన్యవాదములు తెలియజేస్తూ.. డిగ్రీ విద్య పూర్తయిన వెంటనే ప్రతి ఒక్కరూ విద్యను ఖచ్చితంగా కొనసాగించాలని బీఈడీ ఎంబీఏ ఎంసీఏ మరియు పీజీ కోర్సులను చేయాలని ప్రతి ఒక్కరూ పీజీ వరకు చదువుకుంటే భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. త్వరలోనే మన కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ నిర్వహించి ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ఉంటానని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు మాట్లాడుతూ వారి డిగ్రీని మూడు సంవత్సరాల కాల పరిమితిలో వారు పంచుకున్న అనుభవాలు కళాశాలకు వారికి ఉన్న బంధాన్ని నెమరు వేసుకున్నారు, విద్యార్థిని విద్యార్థులు బాధాతప్త హృదయాలతో మాట్లాడుతూ ఆహుతలను కంటతడి పెట్టేలా చేశారు. తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు ప్రిన్సిపల్ యాకుబ్ బాబా, శ్రావణ్ రెడ్డి, మహేందర్, మోయిన్, వీరయ్య మరిపల్లి రాజు, సుమలత, శ్యామ్ కుమార్, రాము మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నరసింగాపురం అభివృద్ధికి బాటలు: సీసీ రోడ్ల ప్రారంభోత్సవం





**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 4:** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ హయాంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సారధ్యంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా, ఎమ్మెల్యే మరియు కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం కొడకండ్ల మండలం నరసింగాపురం గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ గారు, స్థానిక సర్పంచ్ గోపాలదాసు లలిత వెంకటయ్య గారితో కలిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాం. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరుస్తున్నాం. ప్రజల రవాణా ఇబ్బందులు తొలగించేందుకు ప్రాధాన్యత క్రమంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం అని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువ చేస్తాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వల్లపుదాసు రమేష్, ఉపసర్పంచ్ కప్పల రంగయ్య, మసురం రవీందర్, మండల యువజన అధ్యక్షులు యాకేష్ యాదవ్, అందే యాకయ్య, బిక్షపతి, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

---

# సమిష్టిగా రామన్నపేట నియోజకవర్గం సాధించుకుందాం

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 4:** రామన్నపేట మండల పరిసర ప్రాంత ప్రజలు , అధికారులు , వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు , ప్రజా సంఘాల నాయకులు అందరూ ఏకమై, రామన్నపేట నియోజకవర్గం సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని, దానికోసం, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, దేశస్థాయి, అధికారులను, కలవడంతో పాటు, అనేక హోదాలలో ఉన్న, రాజకీయ నాయకులను, ప్రజాప్రతినిధులను, రాష్ట్ర, కేంద్ర మంత్రులను కలిసి ,రామన్నపేట ఉన్న భౌగోళిక పరిస్థితులను, రామన్నపేట ఉన్న, గత చరిత్రను, వివరిస్తూ రామన్నపేట నియోజకవర్గం సాధన తోపాటు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని రాజకీయాలకతీతంగా కలిసి ముందుకు సాగాలని మాజీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ తెలంగాణ వెటర్నరీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముక్కామల దుర్గయ్య యాదవ్ పిలుపునిచ్చారు కోర్టులో హాజరుపరిచిన అనంతరం రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో పెరుగుతున్న ఇలాంటి నేరాల పట్ల తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మైనర్ బాలికల కదలికలను నిరంతరం గమనిస్తూ ఉండాలని, వారిలో ధైర్యం నింపుతూ ఇలాంటి వేధింపులు జరిగినప్పుడు భయం లేకుండా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. మహిళల మరియు చిన్నారుల రక్షణకు తమ ప్రాధాన్యత ఉంటుందని, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు దోషులుగా నిలబెడతామని ఆయన హెచ్చరించారు.





## నా నియోజకవర్గమా!

తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 4:

ఘనమైన చరిత గల్ల
నా నియోజకవర్గమా
నేడు ఆనవాలు లేని
నా నియోజకవర్గమా
రాజ్యాంగం అమలైన
నాటి నుండి ఏర్పడిన
నా నియోజకవర్గమా
రామన్నపేట అసెంబ్లీ
నా నియోజకవర్గమా
ఆదరణ కోల్పోయిన
అణచి వేతకు గురైన
అభివృద్ధికి దూరమైన
నా నియోజకవర్గమా
అంధకారం అలుము కొన్న
బడుగు జీవుల బతుకులలో
వెన్నెల కురిసేది ఇంకెన్నడో
వెలుగుల వేకువ ఇంకెన్నడో
ఇకనైనా మేలు కొందాం
కదం కదం కలుపుదాం
భుజం భుజం నిలుపుదాం
పిడికిలి బిగియించి మన
నియోజకవర్గం సాధిద్దాం.

– రచన : బాసరాజు యాదగిరి
9866255775

# ప్రేమ ముసుగులో కిరాతకం: మైనర్ బాలికపై అఘాయిత్యం!

● మహబూబాబాద్ జిల్లాలో నర్సింహులపేట యువకుడి దురాగతం.. ● బాలికను కిడ్నాప్ చేసి లైంగిక దాడికి పాల్పడిన రంజిత్.. ● పోక్సో చట్టం కింద కఠిన కేసులు నమోదు.. నిందితుడికి రిమాండ్.. ● టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి వెల్లడించిన వివరాలు.. ● చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పోలీసుల హెచ్చరిక



**తొలి అక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 04:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నర్సింహుల పేట మండల కేంద్రంలోని సభ్యసమాజం తలదించుకునే దారుణ ఘటన వెలుగుచూసింది. ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి, ఒక మైనర్ బాలిక జీవితాన్ని బుగ్గిపాలు చేసిన ఉదంతం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. నర్సింహులపేట మండలానికి చెందిన ఓ యువకుడు తన కామవాంఛ తీర్చుకోవడానికి చిన్నారుల భద్రతను సైతం ఖాతరు చేయకుండా చేసిన ఈ దురాగతంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఘటనకు సంబంధించిన వివరాలను మహబూబాబాద్ టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన చిలుకబత్తిని రంజిత్ (19) అనే యువకుడు డెకరేషన్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే అదే ప్రాంతానికి చెందిన 15 ఏళ్ల మైనర్ బాలికపై కన్నేసిన రంజిత్, ఆమెను ప్రేమ పేరుతో నమ్మించి మాయమాటలతో తన వలలో వేసుకున్నాడు. అమాయకపు బాలికను లోబర్చుకున్న నిందితుడు, పథకం ప్రకారం ఆమెను బైక్‌పై ఎక్కించుకుని మహబూబాబాద్‌కు తీసుకెళ్లాడు. అక్కడ నిర్మానుష్య ప్రాంతంలో బాలికపై బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఇంటికి తిరిగి రాని తన కుమార్తె గురించి ఆందోళన చెందిన తండ్రి, జరిగిన విషయాన్ని గ్రహించి వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధిత తండ్రి ఫిర్యాదు మేరకు టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తక్షణమే స్పందించి ప్రత్యేక బృందంతో విచారణ చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో నిందితుడు రంజిత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై కిడ్నాప్ మరియు అత్యంత కఠినమైన పోక్సో (ఫూజూూ) చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ ధృవీకరించారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచిన అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో పెరుగుతున్న ఇలాంటి నేరాల పట్ల తల్లిదండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మైనర్ బాలికల కదలికలను నిరంతరం గమనిస్తూ ఉండాలని, వారిలో ధైర్యం నింపుతూ ఇలాంటి వేధింపులు జరిగినప్పుడు భయం లేకుండా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. మహిళల మరియు చిన్నారుల రక్షణకు తమ ప్రాధాన్యత ఉంటుందని, తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం ముందు దోషులుగా నిలబెడతామని ఆయన హెచ్చరించారు.

## వేముల సమక్షంలో పుట్టినరోజు కార్యక్రమం

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 4;** బోగారం గ్రామానికి చెందిన గ్రామం 7 వార్డు మెంబర్ గోగు సురేష్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ సభ్యులు వేముల వీరేశం నివాసంలో గోగు సురేష్ యాదవ్ పుట్టినరోజు శుభ సందర్భంగా కేక్ కటింగ్ చేయించి శు భాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ సభ్యులు వేముల వీరేశం ఈ కార్యక్రమంలో బోగారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మధ్యపురి ఐలయ్య మాజీ సర్పంచ్ గంపల రామచంద్ర రెడ్డి మాజీ ఎంపిటిసి గోగు పద్మ సత్తయ్య యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోగు హరిప్రసాద్ యాదవ్ ఎన్ఎస్ఐ మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ కందగట్ల రాహుల్ వార్డు మెంబర్లు కనుక మల్లేష్ చిరగొని నవీన్, శిల్ప గోగు సురేష్ యాదవ్ తెలంగాణ ఉద్యమ నాయకులు బొడ్డుపల్లి లింగయ్య గంపల జీవన్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ ఎండి ఇమామ్ గోగు కిష్టయ్య జెల్ల దత్తాద్రి కునూరు రామచంద్రం వనం కిష్టయ్య సింగం సత్యనారాయణ గుర్రం లక్ష్మణ్ రాపోలు అశోక్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వ విప్ వేముల వీరేశంను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 4:** ఇటీవల ప్రభుత్వ విప్ గా నియమితులైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను రామన్నపేట కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయన నివాసంలో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... వేముల వీరేశంకు ప్రభుత్వ విప్‌గా నియామకం కావడం గర్వకారణమని, ఆయన నాయకత్వంలో ప్రజలకు మరింత సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రామన్నపేట నియోజకవర్గం గురించి పూర్తి సహాయ సహకారలు అందిస్తాను అను హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ, నీర్నేముల సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి, జిల్లా నాయకులు జినుకల ప్రభాకర్, ఉప్పు సర్పంచ్ మోటె రమేష్,సాల్వేరు అశోక్, ఎండి అక్రమ్, ఎండి జమీరుద్దీన్, కొమ్ము రామస్వామి, అబ్దుల్ వహీద్, కోట సుధాకర్, అన్వర్ గొలుసుల ప్రసాద్, ఊట్కూరి శ్రీను, గొరిగే శేఖర్, గంగాపురం శంకర్, తదితరులు పాల్గొన్నారు

## వైద్య సేవలు ప్రారంభించిన సర్పంచ్ గర్ధాస్ విక్రమ్






**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 4:** 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ముఖ్య అతిధి గా పాల్గొని వైద్య సేవలు ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది ఎన్ సి డి నాన్ కమ్యూనికేబుల్ డిసీజిస్అంటే ఒక వ్యక్తి నుంచి మరొకరికి సంక్రమించని దీర్ఘకాలిక వ్యాధులు ఉదాహరణ :లిక్యాన్సర్, డయాబెటీస్, గుండెజబ్బులు, స్ట్రోక్. ఇవి అంటువ్యాధులు కావు, మారుతున్న జీవనశైలి వలన వస్తాయి అని విద్య, వైద్యం గురించి అవగాహనా కల్పించి వీటి బారిన పడకుండా మిల్లెట్స్, జొన్నలు, రాగులు, కొర్రలు, తిని రోగాల బారిన పడకుండా ఆరోగ్యం కాపాడుకోవాలని సూచనలుచేశారు. ప్రభుత్వఆసుపత్రి లలో అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అవగాహనా కల్పిస్తూ అందరికి వైద్య పరీక్షలు నిర్వహించారు యోగాతో ఒత్తిడి తగ్గించుకొని మానసిక ప్రశాంతత పొందాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, ఈర్లపల్లి మల్లయ్య, కొండం రాంరెడ్డి,బోనగిరి మహేష్,రాధారపు మల్లేశం,మేకల నరేష్,మంటి నరేష్, సింగణబోయిన మల్లేశం, ఆశవర్కర్ లు,గ్రామపంచాయతి సిబ్బంది ఎండీ అమినొద్దిన్ పాల్గొన్నారు.

## బీసీల లెక్కలు తేల్చాల్సిందే - మాజీ ఎంపీ హనుమంత రావు

**బీసీలు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలి - షాద్ నగర్ ఎమ్మెల్యే, ఓబిసి తెలంగాణ చైర్మన్ వీర్లపల్లి శంకర్**

**"జన గణన సెన్సెస్" పై సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రాజకీయ పార్టీలు కుల సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**






**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 04:** కేంద్ర ప్రభుత్వం చేపట్టదలచిన డిజిటల్ సెన్సెస్ ప్రక్రియపై ఓబిసి తెలంగాణ చైర్మన్ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ రాజ్యసభ సభ్యుడు వీహెచ్ హనుమంత రావులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో కుల గణన నిర్వహించే సమయంలో కేవలం ఎస్సీ, ఎస్టీల వివరాలు మాత్రమే సేకరిస్తూ ఓబీసీలను విస్మరించడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఓబీసీలు కూడా దారిద్ర్యరేఖకు దిగువన మగ్గుతున్నారని, వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులతో కూడిన వివరాలను సేకరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. కేవలం హిందువుల ఓట్లతో గెలవాలని చూస్తున్న బీజేపీకి, ఓబీ ప్రయోజనాలు పట్టవా అని ఆయన నిలదీశారు. బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ ఫలాలు అందాలంటే రాజ్యంగ బద్ధంగా రిజర్వేషన్ సాధించాల్సిన అవసరం ఉండాలని పేర్కొన్నారు. అన్ని బిసి సంఘాలు సంఘటితంగా పని చేస్తేనే మన హక్కులను సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ హనుమంతరావు,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవి,ఇతర బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## కార్యకర్తలకు అండగా ఉంటా: దైవ రవీందర్



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 4:** బండపాలెం గ్రామానికి చెందిన మారం సత్తి రెడ్డి సతీమణి మారం రేణుక గుండెపోటుతో మృతి చెందడంతో వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ళ వెంకటరెడ్డి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి ముద్దం విజయ్ బొట్టు వెంకన్న రంగారెడ్డి కిరణ్ జ్యోతి బస్ ఏసోబు శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం నిషేధించిన పారాక్వాట్ విక్రయిస్తే చర్యలు: జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సరిత





**తొలిఅక్షరం/ నర్సింహులపేట, ఏప్రిల్04:** ప్రభుత్వం నిషేధించిన పారాక్వాట్ గడ్డి మందును విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సరిత హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని పలు దుకాణాలతో పాటు జయపురం ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫర్టిలైజర్ దుకాణాలలోని సరుకు,నిల్వ,అమ్మకాల రిజిస్టర్ లను పరిశీలించి పిఓఎస్ మిషన్లో ఉన్న స్టాక్ ల తేడాలను గమనించారు. ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం నిషేధించిన పారాక్వాట్ గడ్డి మందును ఎవరు ఉపయోగించవద్దని, విక్రయించవద్దని సూచించారు. దాని వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. జిల్లాలో నిల్వ మరియు వినియోగం నిషేధించబడినందున విక్రయించినా వినియోగించినా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా సాగవుతున్న మొక్కజొన్న పొలాన్ని పరిశీలించారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి తక్కువ ఖర్చుతో దిగుబడులు పొందవచ్చునన్నారు. ఆయిల్ ఫామ్ పంట సాగు వల్ల తెలంగాణ ప్రభుత్వం నుంచి రాయితీలను వివరించారు. ఈ కార్యక్రమం ఆమె వెంట స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్, డీలర్లు,రైతులు బోజ్య,శ్రీను తదితరులు ఉన్నారు.

# ఇనుగుర్తి నియోజకవర్గం
# మన హక్కు, మన గడ్డ గౌరవం!




నియోజకవర్గం కోసం మోగే మన గుండె స్వరం
ఇనుగుర్తి గడ్డపై మొదలైన ప్రజల ఆకాంక్షా తరంగం
అణగారిన పల్లెల ఆవేదనకు అక్షర రూపం
అభివృద్ధి వెలుగుల కోసం వెలిసిన సంకల్ప దీపం!
కాకతీయ కిరీట కాంతిలో మెరిసిన ఈ నేల
సామంతుల సింహాసన గాథలు చెప్పిన గర్వ గడ్డ
పోరాటాల ప్రతిధ్వనితో పులకించిన వీరభూమి
ఇనుగుర్తి పేరు పలికితే గుండెల్లో గర్వ జ్యోతి!
ఒద్దిరాజు సోదరుల అక్షర దీప్తి వెలిగిన ప్రదేశం
తెలుగు భాషకు తొలి ఊపిరి అందించిన పవిత్ర క్షేత్రం
పత్రికల పలుకుతో ప్రజల చైతన్యాన్ని మేల్కొలిపిన మార్గం
ఈ నేల నుంచే పుట్టింది ఆలోచనల విప్లవ యాత్ర!
క్రీడా రంగంలో కదిలే యువత ఉత్సాహ గర్జన
వాలీబాల్ మైదానాల్లో విజయం కోసం పోరాట నినాదం
సాహసం, శ్రమ కలిసిన శక్తి ప్రవాహం
ఇనుగుర్తి అంటే ఆత్మవిశ్వాసానికి ప్రతిరూపం!
ఒకనాడు జిల్లాకే మణిహారంగా వెలిగిన ఈ గడ్డ
నేడు అభివృద్ధి కోసం ఎదురుచూసే ఆశల నిలయం
కాలం మారినాడ మారని సమస్యల బాధ
అందుకే వినిపిస్తోంది "నియోజకవర్గం కావాలి" అన్న గళం!
నెల్లికుదురు చేయి కలిపితే బలం పెరుగుతుంది
కేసముద్రం తోడైతే ప్రగతి వేగం పెరుగుతుంది
నెక్కొండ మేళవింపుతో మార్పు మార్గం వెలుగుతుంది
ఇనుగుర్తి నియోజకవర్గమైతేనే భవిష్యత్తు మెరుగవుతుంది!
ఎందుకోసం ఈ కవనం? పల్లె ప్రజల అభ్యున్నతి కోసం
దేనికోసం ఈ స్వరం? సమాన హక్కుల సాధన కోసం
ప్రతి ఇంటి వెలుగు కోసండ ప్రతి యువకుడి భవిష్యత్తు కోసం
మన గడ్డ గౌరవం నిలిచే స్వప్న సాధన కోసం!
అధికారం చేరితేనే మారే జీవిత గమనాలు
నియోజకవర్గం అయితేనే చేరే అభివృద్ధి పథకాలు
ఇది కేవలం డిమాండ్ కాదుడ ప్రజల న్యాయ హక్కు
ఇనుగుర్తి నియోజకవర్గం మన అందరి స్వప్న సాక్ష్యం!

– రచన:తాడూరి సంపత్ సీనియర్ రిపోర్టర్ ఇనుగుర్తి మండలం



# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**తొలి అక్షరం / దంతాలపల్లి ఏప్రిల్ 4:** దంతాలపల్లి లోని రైతు వేదికలో శనివారం సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భట్టు నాయక్ పంపిణీ చేశారు ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. పది లక్షలకు పెంచి పేదలకు కొండంత అండగా నిలిచిందన్నారు ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని అర్హులైన ప్రజలందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

# నిరుపేద నుంచి నాయకత్వం వరకు... సేవే లక్ష్యంగా సదర్ శ్రీను ప్రయాణం

- ఆత్మీయ నేస్తం సదర్ శ్రీను అన్నా గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 04:** నిరుపేద కుటుంబం నుంచి ప్రారంభమైన సాధారణ జీవితండ నేడు సమాజానికి దారిచూపే సేవామార్గంగా మారింది.రంగారెడ్డి జిల్లా బీసీ సేన అధ్యక్షుడు సదర్ శ్రీను జీవితం అదే స్ఫూర్తిదాయక గాథగా నిలుస్తోంది.చిన్ననాటి కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు, ఎన్నో ఆటుపోట్లు ఆయనకు అడ్డంకులు కాలేదు. అవే ఆయనకు మార్గదర్శకాలయ్యాయి.ఎదురైన ప్రతి సమస్య ఒక గుణపాఠమే అనే నమ్మకంతో స్వయం కృషి ద్వారా వ్యాపార రంగంలో ఎదిగిడ నేడు సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం ఆయన వ్యక్తిత్వానికి ప్రత్యేకత.ప్రచార ఆర్భాటాలకు దూరంగా ఉంటూ... నిశ్శబ్దంగా సేవ చేయడమే తన ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.కష్టాల్లో ఉన్న వారికి తోడుగా నిలవడం, నిరుపేదల జీవితాల్లో మార్పు తీసుకురావడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నారు.విద్య ద్వారానే సమాజం ఎదుగుతుందనే నమ్మకంతో, విద్యా రంగానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో కూడా తన వంతు సహకారం అందిస్తున్నారు.బీసీ వర్గాల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన, ఆర్థికంగా మరియు రాజకీయంగా వారిని చైతన్యపరచాలని సంకల్పించారు.సమాజంలో వెనుకబడిన వర్గాలు ఎదిగితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందనే విశ్వాసంతో బీసీ సేన ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పేదరికంలో మగ్గుతున్న వారికి అండగా నిలవడమే తన ఎజెండా అని స్పష్టం చేస్తూడ ప్రతి ఒక్కరూ ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు.సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే తపన ఆయన ఆలోచనల్లో స్పష్టంగా కనిపిస్తుంది.నిరుపేద స్థాయి నుంచి స్వయం శక్తితో ఎదిగిడ నలుగురికి అండగా నిలవాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న సదర్ శ్రీను, సేవా భావంతో కూడిన నాయకత్వానికి నిదర్శనంగా నిలుస్తున్నారు. ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడు ఆశీస్సులతో సిరి సంపదలతో వర్ధిల్లాలని, సకల సర్వ విజయాలు ప్రాప్తి కలగాలని,భవిష్యత్తులో మరింతగా మీ సేవలు విస్తరించేలా కార్యచరణ చేపట్టాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ.... హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

మండల ప్రజలకు విజ్ఞప్తి

# ప్రపంచ శాంతి కోసం, ఇరాన్ పై, అమెరికా ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధాన్ని వ్యతిరేకిద్దాం..!

## యుద్ధ వ్యతిరేక సదస్సును జయప్రదం చేయండి.!

## షాద్ నగర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రం విడుదల.!

**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 04:** ఇజ్రాయిల్ అమెరికా దేశాలు ఇరాన్ మీద ఆక్రమణ యుద్ధం ప్రారంభించి ప్రపంచ ప్రజల జీవితాలతో చెలగట మాడుతున్నాయని సామ్రాజ్యవాద యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచ ప్రజల శాంతి కోసం జరిగే సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం నాడు షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో విడుదల చేశారు మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే సదస్సును విజయవంతం చేయాలని వివిధ ప్రజాసంఘాల నాయకులు కోరారు అమెరికా ఇజ్రాయిల్ దేశాలు వనరుల దోపిడి కోసం ప్రపంచం మీద ఆధిపత్యం కోసం పాఠశాలల మీద ఆసుపత్రుల మీద జనావాసాల మీద దాడులు చేస్తున్నాయని అవి యుద్ధాన్ని ప్రాణాంతక సమస్యగా విధ్వంసంగా ఒక సరదా క్రీడలాగా భావిస్తున్నాయని ఇజ్రాయిల్ పాలస్తీలను ఊచకోత కోసిందని దానికి అమెరికా మద్దతు ఇస్తుందని ఇప్పుడు ఈ రెండు దేశాలు కలిసి ఇరాన్ మీద దాడికి దిగాయని ఇది మూడు దేశాల ముచ్చట కాదు ఇంకోవైపున రష్యా ఉక్రెయిన్ మీద యుద్ధం చేస్తుందని యావత్తు ప్రపంచ బీభత్స



పర్యవసనాలు అనుభవించక తప్పని పరిస్థితి యుద్ధోన్మాద దేశాలు కల్పిస్తున్నాయని ఈ యుద్ధాలను వ్యతిరేకించవలసిన భారత ప్రభుత్వం ఎందుకు వెనుకబడి పోతుందని ఇజ్రాయిల్ పాలస్తినా మీద హింసకాండను ఇరాన్ మీద అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్నటువంటి హింసకాండను భారత ప్రభుత్వం ఎందుకు ఖండించడం లేదని నిలువరించే కృషి ఎందుకు చేయలేకపోతుందని యుద్ధ ప్రభావం ప్రపంచ ప్రజలపై ఏవిధంగా ప్రభావం చూపిస్తుందో తదితర అంశాలను చర్చించడానికి మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే సదస్సు కు పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు ఇరాన్ భారత సంబంధాలు చారిత్రక పరిశీలన అనే అంశంపై ప్రొఫెసర్ హరగోపాల్ ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా యుద్ధం రాజకీయ ఆర్థిక నేపథ్యమైన అంశంపై స్కైబాబ మరియు సామాజిక సంబంధాలపై యుద్ధం ప్రభావం అనే అంశంపై ప్రొఫెసర్ విజయ్ యుద్ధం ఆర్థిక పర్యవసనాలు భవిష్యత్తు అనే అంశంపై రాఘవచారి హాజరై ప్రసంగిస్తారని ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ప్రజా సంఘాల నాయకులు టీజీ. శ్రీనివాస్, పాలమూరు అధ్యయన వేదిక నాయకులు రవీంద్రనాథ్,యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింలు, యూటీఎఫ్ నాయకులు, బిజిలి సత్యం, వలిగే కృష్ణ, పౌర హక్కుల సంఘం నాయకులు తిరుమలయ్య,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ సభ్యులు మిద్దెల సత్యనారాయణ, గిరిజన సంఘం నాయకులు ఈశ్వర్ యూటిఎఫ్ నాయకులు బాలయ్య, కృష్ణయ్య, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలి

## లేకుంటే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై మాలోత్ సురేష్




**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 04:** మీ భద్రత మా బాధ్యత..జీవితం విలువైనది ప్రాణం తిరిగి రానిది....హెల్మెట్ ధరించి రక్షణ పొందక్షేమంగా మీ ఇంటికి చేరండి.హెల్మెట్ లేని ప్రయాణం మరణ శాసనం హెల్మెట్ తో ప్రయాణం సురక్షితం రోడ్డు ప్రమాదంలో మన ఊరు నుండి ఒక్క ప్రాణం పోకూడదు ... మీ ఇంట్లో కన్నీటితో ఎవ్వరూ బాధ పడకూడదు ...ప్రతి ఊరు ప్రజలు సంతోషంగా ఉండాలి ...ప్రతి ఇంట్లో చిరు నవ్వులు పూయాలి .రండి ఈ మహా యజ్ఞంలో అందరం భాగస్వాములవుదాం ...పోలీస్ వారికి సహకరించండిఊరంతా హెల్మెట్ ప్రతిజ్ఞ చేయండి స్థానిక ఎస్సై సురేష్ తెలిపారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు హెల్మెట్ లేని వాళ్ళు కూడా ఫైన్.వేసినట్లు పోలీసులు తెలిపారు

# “సమానత్వ జ్యోతి జగ్జీవన్ రామ్”

అణగారిన అడుగుల నడకలో నొప్పిని గమనించిన నేత నీవు
అవమానాల అగాధంలో ఆశ వెలిగించిన దీప్తి నీవు

చీకటి చరిత్రను ఛేదించి వెలుగై వెలసిన వీరుడివి
చిన్న మనసుల గోడలను కూల్చి సమానత్వం నేర్పినవాడివి

స్వాతంత్ర్య సమరంలో నిన్ను నడిపింది కేవలం దేశభక్తి కాదు
సమాజంలో ప్రతి మనిషి సమానమే అనే మహోన్నత దృక్పథం

పదవులు నీ వద్దకు వచ్చాయి.. కానీ నీవు పదవులకు కాదు
ప్రజల హక్కులకు, వారి గౌరవానికి అంకితమైన మహానుభావుడివి

వ్యవసాయం బలోపేతం చేసి రైతుకు బలం ఇచ్చినవాడివి
రక్షణ శాఖలో దేశానికి కవచంలా నిలిచిన ధైర్య స్వరూపుడివి

అణగారిన వర్గాల కన్నీటి వెనుక ఉన్న వేదనను చదివిన నేత
ఆ బాధను చట్టాలుగా, హక్కులుగా మార్చిన చరిత్రకర్త నీవే

జగ్జీవన్ రామ్.. నీ జీవితం ఒక పాఠం కాదు, ఒక ఉద్యమం
నీ ఆశయం ఒక మాట కాదు, ఒక మహోన్నత మార్గదర్శనం
నీవు నడిచిన దారి ధర్మం.. నీవు చెప్పిన మాట న్యాయం
నీవు చూపిన మార్గం సమానత్వం.. అదే నిజమైన స్వాతంత్ర్యం

నిన్ను జ్ఞాపకం చేసుకోవడం ఒక సంబరమే కాదు
సమాజాన్ని సరిదిద్దుకునే ఒక బాధ్యత

నీ పేరు చరిత్ర పుటల్లో మాత్రమే కాదు
ప్రతి న్యాయ పోరాటంలో, ప్రతి సమానత్వ స్వప్నంలో ప్రతిధ్వనిస్తుంది

– రచన: తాడూరి సంపత్ సీనియర్ జర్నలిస్ట్)




# 10 లక్షలు కొట్టు... 30 లక్షలు పట్టు

- మంత్రాలకు చింతకాయలు రాలేనా? ● నయా ఘరానా మోసం
- ఫోన్లో నమ్మబలికాడు... నమ్మిన వ్యక్తి తెచ్చిన డబ్బుతో ఉడాయించాడు



**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 04:** మోసపోయేవాడు ఉన్నన్ని రోజులు మోసం చేసే వాళ్ళు ఉంటారని, మంత్రాలకు చింతకాయలు రాలవన్న విషయం తెలిసి అత్యాశకు పోయి నమ్మి మోసపోయిన ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ద్వారా షాద్ నగర్ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. షాద్ నగర్ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2026 మార్చి మూడవ తేదీ రోజు భాష అనే ఫిర్యాదుదారుడు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసినది ఏమనగా అతనికి ఒక గుర్తు తెలియని నంబర్ నుండి ఫోన్ కాల్ వచ్చిందని ఆ కాల్‌లో ఉన్న వ్యక్తి, “మీరు 10 లక్షల రూపాయలు ఇస్తే, మేము పూజలు చేసి మంత్రాలతో ఆ డబ్బును 30 లక్షలుగా మార్చి మీకు తిరిగి ఇస్తాము” అని నమ్మించాడని దీంతో 10 లక్షల రూపాయలు పెట్టి 30 లక్షల రూపాయలు పొందవచ్చని నమ్మిన భాష ఆ గుర్తు తెలియని వ్యక్తి మాటలను విశ్వసించాడు. అనంతరం ఆ వ్యక్తి షాద్‌నగర్‌లోని సీఎస్కే విల్లా ప్రాంతానికి సంబంధించిన లొకేషన్‌ను పంపించి 10 లక్షల రూపాయలు తీసుకొని అక్కడికి రావాలని చెప్పడంతో భాష తన ఇద్దరు స్నేహితులతో కలిసి ఆ లొకేషన్ వద్దకు కు తన వద్ద ఉన్న 9 లక్షల రూపాయలను తీసుకొని వెళ్లాడని, అక్కడికి వెళ్లిన తర్వాత ఆ గుర్తు తెలియని వ్యక్తి మరికొంతమందితో కలిసి వచ్చి భాష దగ్గర ఉన్న 9 లక్షల రూపాయలను బలవంతంగా గుంజుకొని అక్కడి నుండి పరారైనట్లు కంప్లైంట్లో పేర్కొన్నాడని పట్టణ పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై భాష షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు క్రైమ్ నెంబర్ 289/2026 గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు

# ఇక నుంచి ఇసుక పూర్తిగా ఆన్‌లైన్‌లోనే అక్రమ రవాణాపై చెక్: తహశీల్దార్ రమేష్ కుమార్ కీలక ప్రకటన

**“మన ఇసుక వాహనం” ద్వారా తప్పనిసరి ఆన్‌లైన్ నమోదు పారదర్శక విధానం ప్రారంభం**

**లబ్ధిదారులకు తక్కువ ధరలు, ప్రభుత్వ పనులకు ప్రత్యేక చార్జీలు ప్రజలకు సౌలభ్యం**

**అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు ఎక్కడా రాజీ ఉండదని హెచ్చరిక**



**తొలి అక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 04 :** నర్సింహులపేట మండల కేంద్రంలోనిఇసుక రవాణా వ్యవస్థలో అవినీతి, అక్రమాలకు పూర్తిగా చెక్ పెట్టే దిశగా ప్రభుత్వం కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇకపై ఇసుక రవాణా పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే కొనసాగాలని నర్సింహులపేట తహశీల్దార్ రమేష్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం విడుదల చేసిన అధికారిక ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇసుక రవాణాలో చోటుచేసుకున్న అక్రమాలు, మధ్యవర్తుల దోపిడీ కారణంగా సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం “మన ఇసుక వాహనం” పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి లావాదేవీ ఆన్‌లైన్‌లో నమోదవుతుండటంతో పారదర్శకత పెరిగి, ఎవరికి ఎంత ఇసుక వెళ్తుందో స్పష్టంగా తెలుస్తుందని వివరించారు. ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు రూ.612 మాత్రమే చెల్లించేలా ప్రభుత్వం ప్రత్యేక సబ్సిడీ కల్పించిందని, ఇతర గృహాల కోసం రూ.1173, ప్రభుత్వ పనుల కోసం కూడా రూ.1173 చార్జీలు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి మోసాలకు గురి కాకుండా నేరుగా ప్రభుత్వ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు చేసి నమోదు చేసుకోవాలని సూచించారు. ఇకపై ఎవరైనా అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ హెచ్చరించారు. అక్రమంగా ఇసుక తరలించే వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, బాధ్యులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరిపైనా రాజీ ఉండదని ఆయన తేల్చి చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఇసుక సరఫరా వ్యవస్థలో పారదర్శకత పెరగడంతో పాటు, నిజమైన లబ్ధిదారులకు సమయానికి ఇసుక అందే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆన్‌లైన్ విధానాన్ని అనుసరించాలని కోరారు.

# రాజమాన్సింగ్ తండాలో నిధుల ‘జాతర‘: అభివృద్ధి కాగితాల్లో.. అవినీతి గల్లీల్లో!

- శ్మశాన వాటికలు నిరుపయోగం.. అడవిలో పంచాయతీ భవనం! అధికారుల విచారణకు గ్రామస్తుల డిమాండ్

**తొలి అక్షరం/పెద్దవంగర ఏప్రిల్ 4:** మండలంలోని రాజమాన్సింగ్ తండా గ్రామ పంచాయతీ అవినీతికి అడ్డాగా మారిందని, ప్రజా ధనం నీళ్లలా ఖర్చువుతున్నా అభివృద్ధి మాత్రం శూన్యమని గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామాభివృద్ధికి కేటాయించిన లక్షలాది రూపాయల నిధులు పక్కదారి పడుతున్నాయని గుగులోత్ పంతులు నాయక్, పుణ్య నాయక్ తదితరులు ఆరోపించారు. **నిరుపయోగమైన వైకుంఠధామం:** లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన శ్మశాన వాటిక (వైకుంఠధామం) ప్రారంభానికి ముందే శిథిలావస్థకు చేరుకుంది. కనీస సౌకర్యాలు లేక ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడకుండా పోయింది. ఇది కేవలం కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే కట్టినట్లు కనిపిస్తోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. **బోర్ల పేరిట బిల్లుల వేట:** భూగర్భ జలాలు లేని నిటారు బండపై బోర్లు వేయడం అధికారుల అవివేకానికి పరాకాష్ట. ప్రజల దాహార్తి తీర్చాలనే ఆలోచన కంటే, కేవలం బిల్లులు డ్రా చేయాలనే లక్ష్యంతోనే ఈ బోర్లు వేశారని గ్రామస్తులు సాక్ష్యాధారాలతో సహా విమర్శిస్తున్నారు. **జనవాసాలకు దూరంగా పంచాయతీ భవనం:** ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన గ్రామ పంచాయతీ భవనాన్ని, ఊరికి దూరంగా అటవీ ప్రాంతంలో నిర్మించడం వెనుక మర్మమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఇది సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా, ప్రభుత్వ నిధులను అడవి పాలు చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. **చెట్ల తొలగింపులో ‘లక్ష‘ణమైన మోసం:** రోడ్డు పక్కన ఉన్న చెట్లను తొలగించడానికి ఏకంగా ఒక లక్ష రూపాయల బిల్లును డ్రా చేయడం ఇక్కడి అవినీతి తీవ్రతకు అద్దం పడుతోంది. ఒక్క లక్ష రూపాయలతో గ్రామంలో మరేదైనా ఉపయోగకరమైన పని చేయవచ్చని, కానీ అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై నిధులు స్వాహా చేశారని ఆరోపిస్తున్నారు. “సర్పంచ్, కార్యదర్శి కలిసి ప్రజా ధనాన్ని తమ సొంత ఆస్తిలా వాడుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ గారు మరియు జిల్లా పంచాయతీ అధికారి (ఐూూ) వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరపాలి. అక్రమాలకు పాల్పడిన వారి నుంచి నిధులను రికవరీ చేసి, వాటిని నిజమైన గ్రామాభివృద్ధికి ఉపయోగించాలి.“ అని విచారణ చేపట్టని యెడల, గ్రామస్తులందరితో కలిసి జిల్లా కలెక్టరేట్ ముట్టడికి వెనుకాడబోమని హెచ్చరిస్తున్నారు.

# ప్రేమను పంచడమే యేసు తత్వం...



– ‘రన్ ఫర్ జీసస్‘లో ఎమ్మెల్యే కవ్వంపల్లి...





**తొలిఅక్షరం/కరీంనగర్,ఏప్రిల్04:** మానవాళికి ప్రేమ పంచడమే యేసుక్రీస్తు తత్వమని మానకొండూరు ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం కరీంనగర్లో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సాటి మనిషికి సాయం చేయడం, పేదలను కనికరించడమే ఏసుక్రీస్తు తత్వమన్నారు. కరుణామయుడైన యేసు క్రీస్తు ప్రేమను ప్రపంచ మానవాళికి పంచాలన్నదే రన్ ఫర్ జీసస్ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. క్రైస్తవ్యం మతం కాదని, అది ఒక సన్మార్గమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు. **ఎంపీడీవో కుమారుని పెళ్లి ఎమ్మెల్యే హాజరు** తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) నాగపూర్ మల్లోత్రా – సుమలత దంపతుల పుత్రుడు ఆశిష్ మెమో వివాహానికి టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. హైదరాబాద్ లోని నిమ్మల కన్వెన్షన్ లో శనివారం జరిగిన ఈ వివాహ వేడుకకు డాక్టర్ కవ్వంపల్లి హాజరై నూతన వధూవరులను ఆశీస్సులు అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నర్సింహులపేటలో కఠిన అమలు

- ప్రాణ రక్షణే లక్ష్యంఁడ నియమాలు ఉల్లంఘిస్తే ఫైన్ ఖాయం ● ప్రాణ రక్షణ కోసం హెల్మెట్ తప్పనిసరి ప్రతి ఒక్కరూ నియమాలు పాటించాలి: ఎస్సై మాలోత్ సురేష్




**తొలిఅక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 04 :** నర్సింహులపేట మండల ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా హెల్మెట్ వినియోగంపై కఠిన చర్యలు చేపట్టామని స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలతో పాటు జరిమానాలు తప్పవని స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, హెల్మెట్ లేకుండా ప్రయాణించిన వారిపై పోలీసులు ఫైన్లు విధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, “జీవితం అమూల్యంఁడ ఒక చిన్న నిర్లక్ష్యం జీవితాంతం మిగిలే విషాదంగా మారుతుంది. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం అంటే ప్రమాదాన్ని కాదు, మరణాన్నే ఆహ్వానించడం. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు తలకు గాయమైతే ప్రాణాలు కాపాడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. ఒక క్షణం జాగ్రత్త తీసుకుంటే కుటుంబం సంతోషంగా ఉంటుంది, లేకపోతే ఒక కుటుంబం కన్నీటిలో మునిగిపోతుంది. మీ కోసం కాదు, మీ కుటుంబం కోసం అయినా హెల్మెట్ ధరించండి. మన ఊరు నుండి ఒక్క ప్రాణం కూడా కోల్పోకూడదు, ప్రతి ఇంట్లో నవ్వులు పూయాలి. అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణిస్తూ, పోలీసులకు సహకరించాలి,” అని పిలుపునిచ్చారు.




# స్వదేశానికి వెళ్లిన సన్‌రైజర్స్ ఆటగాడు ప్యాట్ కమిన్స్

పాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. ఈ గాయం కారణంగానే ఆయన గతేడాది యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే తాను మొదటి సగం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనని కమిన్స్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో బరిలోకి దిగేందుకు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి లభించలేదు. దీంతో తుది స్కాన్, ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఆయన స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. దీంతో హైదరాబాద్ జట్టుకు భారీ షాక్ తగలనుంది. కమిన్స్ గైర్హాజరీలో విధ్వంసకర బ్యాటర్ ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో హైదరాబాద్ ఈ సీజన్ మొదటి మ్యాచ్‌లో బెంగళూరు చేతిలో ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఫామ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉన్న హైదరాబాద్, తన తదుపరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. కమిన్స్ తిరిగి వచ్చే వరకు కిషనే జట్టును నడిపించనున్నాడు. తాజా సమాచారం ప్రకారం, ఆస్ట్రేలియాలో జరిగే వైద్య పరీక్షల్లో కమిన్స్ ఫిట్‌గా ఉన్నట్లు తేలితేనే ఆయన తిరిగి భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఏప్రిల్ 17 నాటికి ఆయన మళ్ళీ జట్టుతో కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ స్కాన్ నివేదికలు ప్రతికూలంగా వస్తే, ఈ సీజన్ మొత్తానికి ఆయన దూరం కావచ్చు. కమిన్స్ లేని పక్షంలో జట్టులో విదేశీ ఆటగాళ్లుగా ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ మలింగ వంటి వారు కీలకం కానున్నాడు. పాట్ కమిన్స్ కేవలం అద్భుతమైన బౌలర్ మాత్రమే కాదు, చతురత కలిగిన నాయకుడు కూడా. గత సీజన్‌లో జట్టును ముందుండి నడిపించిన ఆయన అనుభవం ఇప్పుడు సన్‌రైజర్స్‌కు ఎంతో అవసరం. అయితే ఇషాన్ కిషన్ నాయకత్వంలో యువ ఆటగాళ్లు రాణిస్తుండటం జట్టుకు సానుకూల అంశం. రేపు రాజీవ్ గాంధీ స్టేడియంలో లక్నోతో జరిగే మ్యాచ్‌లో హైదరాబాద్ విజయం సాధించి పాయింట్ల పట్టికలో ముందుకు వెళ్లాలని పట్టుదలగా ఉంది.

# నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్‌నా...

**• నాగ్స్‌ను రివర్స్‌లో ప్రశ్నించిన విరాట్**



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఏ జట్టైనా అత్యధికంగా నలుగురు ఓవర్సీస్ (ఫారిన్) ప్లేయర్లతోనే బరిలోకి దిగాలి. అంతకంటే ఒక్క ప్లేయర్‌ను కూడా మ్యాచ్‌లో ఆడేందుకు అనుమతించరు. ఐపీఎల్‌లో ఫారిన్ ప్లేయర్ల విషయంలో ఉన్న నిబంధన ఇది. ఈ రూల్ తొలి సీజన్ నుంచే కొనసాగుతూ వస్తోంది. అయితే ప్రస్తుత సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మాత్రం ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో ఆడుతోందని సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. దీనిపై బెంగళూరు కమెడియన్ మిస్టర్ నాగ్స్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని వివరణ అడిగాడు. కొంతకాలంగా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టీమ్‌ఇండియాకు మ్యాచ్‌లు లేని సమయంలో లండన్‌కు వెళ్లిపోతున్నాడు. అతడు కుటుంబంతో కలిసి అక్కడే ఉంటున్నాడు. భార్య అనుష్క శర్మ, పిల్లలతో కలిసి విరాట్ లండన్ వీధుల్లో చక్కర్లు కొడుతున్న వీడియోలు సైతం అప్పుడప్పుడు సోషల్ మీడియాలో వస్తుంటాయి. దీంతో విరాట్ ఎక్కువగా సమయం లండన్‌లోనే గడుపుతుండడంతో అతడు ఓవర్సీస్ ప్లేయర్ ఆయిపోయాడంటూ ఫ్యాన్స్ ఫన్నీగా మీమ్స్ చేస్తున్నారు. అందుకే ఆర్సీబీ ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో బరిలోకి దిగుతుందంటూ సెటైర్లు పేలుస్తున్నారు. దీని గురించే ఆర్సీబీ ఇన్‌సైడర్ షో లో విరాట్‌ను నాగ్స్ అడిగాడు. 'ఆర్సీబీ టీమ్ ఐదుగురు ప్లేయర్లతో ఆడుతుందని నెటిజన్లు అంటున్నారు. వాళ్లు అలా ఎందుకు అంటున్నారో నాకు అర్థం కావడం లేదు. వాళ్లు ఏం చెప్పాలనుకుంటున్నారు' అని నాగ్స్ అడగ్గా, విరాట్ ఒక్కసారిగా నవ్వేశాడు. 'నాకు కూడా తెలియదు. అయినా ఈ ప్రశ్న నన్ను ఎందుకు అడుతున్నావ్ అది ఫారిన్ ప్లేయర్లను అడుగు. నేను ఫారిన్ ప్లేయర్ కాదు. నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్‌నా' అని రివర్స్‌లో నాగ్స్‌ను విరాట్ అడిగాడు. దీనికి 'కచ్చితంగా కాదు' అని అతడు రిప్లై ఇచ్చాడు. ఈ వీడియోను ఆర్సీబీ తమ సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీనికి ఫన్నీ కామెంట్లు వస్తున్నాయి. ఫ్యామిలీతో లండన్‌లోనే ఉంటున్న కారణంగా ఐపీఎల్‌లోనూ ఆర్సీబీ మ్యాచ్‌ల మధ్య ఎక్కువగా గ్యాప్ వస్తే తనను అక్కడికే పంపించాలని ఫ్రాంచైజీని విరాట్ కోరినట్లు ప్రచారం సాగుతోంది. ఇందుకోసం స్పెషల్ ఫ్లైట్ ఏర్పాటు చేయాలని విరాట్ అడిగితే, ఫ్రాంచైజీ కూడా ఓకే చెప్పిందని వార్తలు వచ్చాయి. అయితే అవన్నీ ఫేక్ అని విరాట్ కొట్టిపారేశాడు. అలాంటిదేమీ లేదని అన్నాడు. మిస్టర్ నాగ్ బెంగళురుకు చెందిన ఒక కమెడియన్. అతని అసలు పేరు డానిష్ సెయిట్ అలియాస్ డానీ. ఎదుటివారిని నొప్పించకుండా నవ్వించడం నాగ్స్ స్పెషాలిటీ. అతడు కొన్నేళ్లుగా ఐపీఎల్‌లో అర్సీబీకో ట్రావెల్ చేస్తున్నాడు. ప్రతీ సీజన్‌లో ఆర్సీబీ ప్లేయర్లతో ముఖ్యంగా విరాట్ కోహ్లీతో ఇలాంటి ఫన్నీ చిట్ చాట్ నిర్వహిస్తుంటాడు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య మంచి బాండింగ్ ఏర్పడింది.

# సమీర్ రిజ్వీ విధ్వంసం.. ముంబైని చిత్తుగా ఓడించిన ఢిల్లీ..!



పంతొమ్మిదో సీజన్‌లో ఇంప్యాక్ట్ సబ్ సమీర్ రిజ్వీ(90) జోరుతో ఢిల్లీ క్యాపిటల్స్ వరసగా రెండో విజయంతో మురిసింది. సొంత మైదానంలో రిజ్వీ దూకుడు ముందు ముంబై ఇండియన్స్ బౌలర్లు తేలిపోగా.. 163 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ ఉఫ్‌మనిపించింది. ఆరంభంలోనే రెండు వికెట్లు పడినా ఒత్తిడికి లోనవ్వని రిజ్వీ ఓపెనర్ పథుమ్ నిశాంక(44)తో కలిసి జట్టు విజయానికి బాటలు వేశాడు. ఈ హిట్టర్‌కు డేవిడ్ మిల్లర్(21 నాటౌట్) మెరుపులు తోడవ్వగా.. 18.1 ఓవరల్లోనే మ్యాచ్‌ను ముగించింది ఢిల్లీ. ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ఛేజింగ్ జట్లు విజయదుంధుబి మోగిస్తున్నాయి. తమ సొంత ఇలాకాఆరుణ్ జైట్లీ స్టేడియంలో పంజా విసిరిన ఢిల్లీ క్యాపిటల్స్ పటిష్టమైన ముంబై ఇండియన్స్‌ను చిత్తుగా ఓడించింది. తొలుత ప్రత్యర్థిని 163కే కట్టడి చేసింది ఢిల్లీ.



# ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో గుజరాత్‌కు చుక్కెదురు.. రాజస్థాన్‌కు రెండో విజయం..!



ఐపీఎల్‌లో ఏకపక్ష మ్యాచ్‌లతో విసిగిపోయిన అభిమానులను ఉత్కంఠ పోరు అలరించింది. భారీ స్కోర్ల పోరులో ఆఖరి ఓవర్ వరకూ ఆధిపత్యం చేతులు మారుతూ వచ్చిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌నే విజయం వరించింది. 211 పరుగుల ఛేదనలో సాయి సుదర్శన్(73) మెరుపులతో గెలుపు దిశగా సాగిన గుజరాత్ టైటాన్స్‌ను లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్(4-41)దెబ్బతీశాడు. చివరి ఓవర్లో ఆ జట్టు గెలవాలంటే 10 చేయల్సి రాగా.. తుషార్ దేశ్‌పాండే అద్భుతంగా బౌలింగ్ చేసి రాజస్థాన్‌ను గెలిపించాడు. యార్కర్లతో గుజరాత్ బ్యాటర్లను నిలువరించిన ఈ కుర్రాడు 4 పరుగులే ఇవ్వడంతో రియాన్ పరాగ్ సేన వరుసగా రెండో విక్టరీ కొట్టింది.ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ రెండో విజయంతో మురిసింది. భారీ స్కోర్‌తో గుజరాత్ టైటాన్స్‌కు సవాల్ విసిరిన రాజస్థాన్ బౌలర్ల విజృంభణతో మ్యాచ్‌ను కాపాడుకుంది. భారీ ఛేదనను దూకుడుగా ఆరంభించిన గుజరాత్ టైటాన్స్.. ఊహించని విధంగా తడబడింది. ఓపెనర్లు సాయి సుదర్శన్(73), కుషగ్ర(18)లు తొలి వికెట్‌కు 78 పరుగులు జోడించి గెలుపు దిశగా నడిపారు. కానీ, కుషగ్రను ఔట్ చేసి బ్రేకివ్వగా.. అర్ధ శతకంత తర్వాత సుదర్శన్ వెనుదిరిగాడు.

# సంజు శాంసన్‌కు కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మద్దతు



ఐపీఎల్ 2026 సీజన్లో సీఎస్కే తరఫున ఆడుతున్న సంజు శాంసన్ వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విఫలమవ్వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్ నుంచి భారీ అంచనాలతో చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వచ్చిన సంజు శాంసన్.. ఇప్పటివరకు ఆడిన రెండు ఇన్నింగ్స్‌లలో కేవలం 6, 7 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా నిలిచిన ప్లేయర్ ఇలా వరుసగా విఫలమవ్వడంతో అభిమానుల నుంచి ఒత్తిడి పెరుగుతోంది. అయితే జట్టు హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాత్రం తమ ఆటగాడికి పూర్తి మద్దతుగా నిలిచారు. మీడియా సమావేశంలో సంజు శాంసన్ ఫామ్ గురించి అడిగిన ప్రశ్నపై స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందిస్తూ.. విమర్శకులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ.. " టీ20 క్రికెట్లో ప్రతి మ్యాచ్‌లోనూ పరుగులు సాధించడం సాధ్యం కాదు. సంజు శాంసన్ ప్రస్తుతం మంచి ఫామ్‌లోనే ఉన్నాడు. నెట్స్‌లో సంజు అద్భుతంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. కేవలం రెండు ఇన్నింగ్స్‌ల ఆధారంగా సంజు శాంసన్ సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయలేం. ఒక్కసారి అతను ఫామ్ అందుకుంటే మ్యాచ్ విన్నర్‌గా నిలుస్తాడు. కాబట్టి సంజు శాంసన్ ఫామ్ గురించి మాకు ఎలాంటి ఆందోళన లేదు" అని స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పష్టం చేశాడు. గణాంకాలను పరిశీలిస్తే.. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో సంజు శాంసన్ రికార్డు అంత ఆశాజనకంగా లేదు. ఈ స్టేడియంలో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో సంజు శాంసన్ కేవలం 66 పరుగులు మాత్రమే చేశాడు. ఇక్కడ సంజు శాంసన్ సగటు 11 కాగా.. స్ట్రైక్ రేట్ 100గా ఉంది. ఐపీఎల్‌లో కనీసం 5 ఇన్నింగ్స్‌లు ఆడిన స్టేడియాల్లో సంజు శాంసన్‌కు ఇదే అత్యల్ప సగటు కావడం గమనార్హం. అయినప్పటికీ.. సీజన్లో ఇంకా చాలా మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయని.. సంజు శాంసన్ ఖచ్చితంగా పుంజుకుంటాడని సీఎస్కే యాజమాన్యం ధీమా వ్యక్తం చేస్తోంది. గత సీజన్లో పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్.. ఈ సీజన్లో కూడా ఆరంభంలోనే వరుసగా రెండు ఓటములను చవిచూసింది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లతో జరిగిన మ్యాచ్‌ల్లో ఓటమి పాలైన సీఎస్కే.. ఇప్పుడు తన తదుపరి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీతో తలపడనుంది. ఆదివారం జరగబోయే ఈ కీలక పోరులోనైనా సంజు శాంసన్ ఫామ్‌లోకి వచ్చి జట్టుకు తొలి విజయాన్ని అందిస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు.

# ఆర్చర్‌కు చుక్కలు చూపించిన వైభవ్ సూర్యవంశీ

ఐపీఎల్ 2026 సీజన్లో ప్రస్తుతం క్రికెట్ అభిమానులందరి నోటో వినిపిస్తున్న ఒకే ఒక్క పేరు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ. కేవలం 15 ఏళ్ల వయసులోనే దిగ్గజ బౌలర్లను తన బ్యాటింగ్ పవర్‌తో భయపెడుతున్న ఈ రాజస్థాన్ రాయల్స్ 'వండర్ బాయ్' నేడు గుజరాత్ టైటాన్స్‌తో జరగబోయే కీలక పోరుకు ముందు నెట్స్‌లో బీభత్సం సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ శైలి చూస్తుంటే.. అప్పుడే అంతర్జాతీయ స్థాయి అనుభవం ఉన్న ఆటగాడిలా కనిపిస్తున్నాడని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ 46 సెకన్ల వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఇందులో ఇంగ్లాండ్ స్టార్ పేసర్ ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన బౌలర్లలో ఒకరైన జోఫ్రా ఆర్చర్ వేస్తున్న నిప్పులు చెరిగే బంతులను వైభవ్ ఏమాత్రం తడబడకుండా ఎదుర్కోవడం విశేషం. సాధారణంగా జోఫ్రా ఆర్చర్ వేగానికి దిగ్గజ బ్యాటర్లే డిఫెన్స్‌లో పడతారు. కానీ వైభవ్ సూర్యవంశీ మాత్రం క్రీజులో నిలబడి భారీ సిక్సర్లు, క్లాసీ ఫోర్లతో విరుచుకుపడ్డాడు. ఈ వీడియో చూసిన అభిమానులు.. జోఫ్రా ఆర్చర్‌నే వదలని ఈ



కుర్రాడిని ఆపడం ఎవరి తరమని చర్చించుకుంటున్నారు. ఈ సీజన్ తొలి మ్యాచ్‌లోనే సీఎస్కే బౌలర్లపై వైభవ్ సూర్యవంశీ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. ఆ మ్యాచ్‌లో 305.88 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో కేవలం 17 బంతుల్లో 52 పరుగులు సాధించి రాజస్థాన్ రాయల్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. వైభవ్ ఇన్నింగ్స్‌లో 4 ఫోర్లు, 5 కళ్లు చెదిరే సిక్సర్లు ఉండటం గమనార్హం.వైభవ్ సూర్యవంశీ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు ఆడిన కేవలం 8 మ్యాచ్‌ల్లోనే వైభవ్ 304 పరుగులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. వైభవ్ సూర్యవంశీ స్ట్రైక్ రేట్ 218.70గా ఉందంటేనే అతని దూకుడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఐపీఎల్ చరిత్రలో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించడమే కాకుండా.. కేవలం 35 బంతుల్లోనే గుజరాత్ టైటాన్స్‌పై గతంలో సెంచరీ బాది, లీగ్ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరగబోయే మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ మరోసారి తన బ్యాట్‌తో మ్యాజిక్ చేస్తాడేమో చూడాలి.

# ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుంది

**• ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే**

ఐపీఎల్‌లో తమ జట్టు ఐదు టైటిల్స్ గెలిచిందని, కొన్ని జట్లు ఇంకా ఒక్క ట్రోఫీ కూడా అందుకోలేదని ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేళ జయవర్ధనే అన్నాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశాడు. గత ఐదేళ్లుగా ముంబై టైటిల్ గెలవలేదు. ఈ విషయాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. కొన్ని జట్లు ఒక్క టైటిల్ కూడా గెలవలేదని గుర్తు చేశాడు. ఐపీఎల్ 2020 సీజన్‌లో విజేతగా నిలిచిన ముంబై ఇండియన్స్ తర్వాతి ఐదు సీజన్లలో ఫైనల్ చేరలేకపోయింది. ఈ సీజన్‌ను ఘనంగా ప్రారంభించి 14 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన ముంబై ఇండియన్స్.. అదే జోరు కనబర్చాలనే లక్ష్యంతో ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో జయవర్ధనే మాట్లాడాడు. ఐపీఎల్‌లో పోటీ అత్యంత కఠినంగా ఉంటుందని చెప్పాడు.'పది జట్లతో కూడిన ఐపీఎల్‌లో పోటీ చాలా కఠినంగా ఉంటుంది. గత ఐదేళ్లలో మేం టైటిల్ గెలవలేకపోయాం. కానీ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచాం. కాబట్టి మేం సరిగ్గా ఆడలేదనే ప్రశ్నే అనవసరం. గత కొన్నేళ్లుగా తమ జట్టు నిలకడగా రాణిస్తోంది. మా ప్రాసెస్‌పై మాకు నమ్మకం ఉంది. ఇక ముందూ భిన్నంగా చేయాల్సిన అవసరం లేదు. ఐదేళ్ల నుంచి మేం టైటిల్ గెలవలేదు. కానీ ఇప్పటికీ ఒక్క టైటిలూ నెగ్గని జట్లూ ఉన్నాయి. కాబట్టి, దాని గురించి మేం ఆందోళన చెందడం లేదు.'అని మహేల జయవర్ధనే స్పష్టం చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్(36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీతో రాణించగా.. రోహిత్ శర్మ(26 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 35) విలువైన పరుగులు చేశాడు. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ రెండు వికెట్లు తీయగా.. లుంగి ఎంగిడి, అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ తీసారు. అనారోగ్యంతో ఈ మ్యాచ్‌కు హార్దిక్ పాండ్యా దూరం కాగా.. సూర్యకుమార్ యాదవ్ తాత్కలిక సారథిగా జట్టును నడిపిస్తున్నాడు.

# 10న విడుదలవుతున్న డెకాయిట్

## ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం




అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళ పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.

-------------

# రాముడు, పరశురాముడు.. రెండూ రణ్‌బీర్ కపూరే

**ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్**

ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశు రాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది. రామాయణం అనేది ఒక మహా కావ్యం. దీనిని ఏమాత్రం కుదించకుండా, ప్రతి కీలక ఘట్టాన్ని అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించేందుకే మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని రణ్‌బీర్ తెలిపాడు.



------------

# అంతర్జాతీయ వేదికపై మరోసారి.. అరుదైన ఘనత సాధించిన రష్మిక!



పేరుకే కన్నడ బ్యూటీ.. నేడు టాలీవుడ్ స్టార్ హీరోయిన్గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.. అందం అభినయంతో కాదు నటనతో ఊహించని ఇమేజ్ సొంతం చేసుకుంది ఈ చిన్నది.. నేడు పాన్ ఇండియా స్టార్ హీరోయిన్గా చలామణి అవుతున్న ఈమె.. గత మూడు సంవత్సరాలుగా వరుస చిత్రాలతో.. ఊహించని విజయాలతో.. బాక్సాఫీస్ కలెక్షన్స్ తో స్టార్ హీరోల రికార్డులను కూడా బ్రేక్ చేస్తోంది అనడంలో సందేహం లేదు. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, సికందర్ , ది గర్ల్ ఫ్రెండ్, కుబేర ఇలా వరుస పెట్టి సినిమాలు చేస్తూ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్ వసూలు చేస్తూ.. బాక్సాఫీస్ క్వీన్ గా పేరు సొంతం చేసుకుంది రష్మిక మందన్న . ఇదిలా ఉండగా అటు కెరియర్ పరంగా బిజీగా మారిన ఈమె.. ఇటు వ్యక్తిగతంగా తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండ తో ఏడడుగులు కూడా వేసింది. ఇక ఇప్పుడు వివాహితగా మారిన తర్వాత తన భర్త విజయ్ దేవరకొండ తో కలిసి చేస్తున్న తొలి చిత్రం రణబాలి. ఇప్పటికే ఈ సినిమాలోని రాయలసీమ ప్రాంతానికి సంబంధించి షూటింగ్ షెడ్యూల్ ను పూర్తి చేసుకున్నారు. మరొకవైపు మైసా అనే సినిమాలో కూడా నటిస్తోంది రష్మిక . ఇలా కెరియర్ పరంగా వరుస చిత్రాలతో బిజీగా మారిన ఈమె తాజాగా మరోసారి అంతర్జాతీయ వేదికపై కనిపించనుంది. అంతేకాదు ఈ అరుదైన అవకాశాన్ని అందుకున్న మొట్టమొదటి భారతీయ సినీ నటిగా పేరు కూడా సొంతం చేసుకుంది రష్మిక. ఇండియా స్వీట్ హార్ట్ గా రష్మిక.. పూర్తి వివరాల్లోకి వెళితే.. జపాన్ లోని టోక్యోలో మే 23వ తేదీన జరగనున్న "క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026"లో రష్మిక ప్రజెంటర్ గా వ్యవహరించబోతోంది. ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈమె రెండవసారి కనిపించడం గమనార్హం.. 2024 లోనే ఈమె ఈ అవార్డ్స్ వేడుకల్లో ప్రజెంటర్ గా సందడి చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరొకసారి ఈ అవకాశం అందుకోవడంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# ఆది సాయికుమార్ కొత్త చిత్రం... 'సైరాభాను'




యంగ్ హీరో ఆది సాయికుమార్ తన కొత్త సినిమాను అధికారికంగా ప్రారంభించారు. ఫణి కృష్ణ సిరికి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి "సైరాబాను' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. శుక్రవారం ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది.

ఇటీవలే 'కె-ర్యాంప్' చిత్రంతో సంచలన విజయం అందుకున్న ప్రముఖ నిర్మాత రాజేష్ దండా తన హాస్య మూవీస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో ఆది సాయికుమార్ సరసన బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. గులాబీ రంగు మేఘం, దాని కింద 'ప్రేమ, విశ్వాసం, విధికి సంబంధించిన ఒక సరదా ప్రయాణం' అనే ట్యాగ్‌లైన్‌తో రొమాంటిక్ ఫీల్‌ను కలిగిస్తోంది.

విశ్వసనీయ సమాచారం ప్రకారం, ఇది ఒక హిందూ-ముస్లిం ప్రేమకథ అని, వినోదభరితంగా సాగుతుందని తెలుస్తోంది. రాజమండ్రి, హైదరాబాద్ నగరాల నేపథ్యంలో కథ నడుస్తుంది. పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిరణ్ అబ్బవరం, రామ్ అబ్బరాజు, కోన వెంకట్ తదితరులు హాజరై చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

'శంబాల'తో కెరీర్‌లో మంచి హిట్ అందుకున్న ఆది సాయికుమార్, ప్రస్తుతం కథాబలం ఉన్న కమర్షియల్ చిత్రాలను ఎంచుకుంటున్నారు. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందిస్తుండగా, రామ్ రెడ్డి సినిమాటోగ్రఫీ, చోటా కె ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.

# డైరెక్టర్లకు రైటర్లకు పని పెట్టిన యాంగ్రీ యంగ్ మెన్!

: ఓడలు బల్లవుతాయి..బల్లు ఓడలవుతాయి అంటారు పెద్దలు. ఇది జీవితంలో సహజం. ఎప్పుడు ఎవరి స్థార్ తిరుగుతుందో..ఎవరి స్థానం ప్రధాన స్థాయికి చేరుకుంటుందో ఇక్కడ ఎవరూ చెప్పలేరు. కాలాన్ని బట్టి మార్పులు వస్తుంటాయి. వాటిని అంతే హుందాతో స్వీకరించిన వారు విజయవంతంగా కెరీర్‌లో దూసుకుపోతూ ముందుకు సాగుతుంటారు. ఆ మార్పులు స్వీకరించని వారు అక్కడే ఉండిపోతారు. కాల క్రమేణా తెరమరుగవుతుంటారు. ఇదే విషయాన్ని బాగా ఒంటబట్టించుకున్నట్టున్నాడు యాంగ్రీ యంగ్ మెన్‌గా పేరు తెచ్చుకున్న డా. రాజశేఖర్.యాంగ్రీ యంగ్‌మెన్ డాక్టర్ రాజశేఖర్..ఒక దశలో పవర్ ఫుల్ కాప్ స్టోరీస్‌కి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన హీరో. అంకుశం, ఆహుతి, ఆవేశం వంటి పవర్‌ఫుల్ స్టోరీస్‌తో ప్రేక్షకుల్లో పోలీస్ అంటే ఇలా ఉండాలని ఓ ట్రేడ్ మార్క్‌ని సెట చేసి హీరోగా ప్రత్యేకతను చాటుకున్న డా. రాజశేఖర్ ఆ తరువాత ఆ స్థాయిలో ఆకట్టుకోవడంతో తడబడ్డారు. ఏజ్ ఫ్యాక్టర్, మారిన పరిస్థితులు, ప్రేక్షకుల అభిరుచి కారణంగా ఆయన హీరోగా రేసులో వెనకబడ్డారు. ఈ విషయాన్ని చాలా ఆలస్యంగా గ్రహించిన ఆయన కొత్త తరహా పాత్రలతో సెండ్ ఇన్నింగ్స్‌ని స్టార్ట్ చేయాలని చాలా ఏళ్లుగా ప్రయత్నిస్తున్నారు.

కానీ ఏదీ వర్కవుట్ కాలేదు. ఒకటి రెండు సినిమాలు అంగీకరించినా వారు రాజశేఖర్ వంటిప్రొటెన్షియల్ ఉన్న స్టార్‌ని ఉపయోగించుకోవడంతో, ఆయన క్యారెక్టర్‌ని పవర్ ఫుల్‌గా డిజైన్ చేయడంలో ఫెయిలయ్యారు. దాంతో రాజశేఖర్ సెకండ్ ఇన్నింగ్స్ ప్రశ్నార్థకంలో పడింది. కోవిడ్ కారణంగా ఆరోగ్య సమస్యల్ని ఎదుర్కొని చావు దాకా వెళ్లొచ్చిన ఆయనకు ఇప్పటికి సరైన సినిమా దొరికింది అదే -బైకర్-. శర్వానంద్ హీరోగా నటించిన బైక్ రేసింగ్ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో డా. రాజశేఖర్ ఆయన ఇమేజ్‌కి తగ్గ క్యారెక్టర్‌లో నటించి మెప్పించారు.